

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 30 గురువారం , 15 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

రైల్వే ఉద్యోగులకు కేంద్రం పండగ కానుక..
78 రోజుల వేతనం బోనస్!

IRCTC

కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయానికి ఆమోదం

సుమారు 11.40 లక్షల మంది నాన్-గెజిటెడ్ సిబ్బందికి లబ్ధి

ఉద్యోగికి గరిష్ఠంగా రూ.17,951 చొప్పున చెల్లింపు

పనితీరును ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయమన్న రైల్వే శాఖ

బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం మరో అవకాశం



తెలంగాణలో బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించింది.

హైదరాబాద్, అక్టోబర్ 14: రాష్ట్రంలో బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించింది. అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 31 వరకు దరాఖస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2026 ఫాల్ సెషన్‌లో విదేశాల్లో చదవాలనుకునే అర్హులైన విద్యార్థులు

యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం: మంత్రి తుమ్మల

రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



హైదరాబాద్, అక్టోబర్14: రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని



బతుకమ్మ నాటికి ఇళ్లు అప్పగింత

వచ్చే బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత: మంత్రి పొంగులేటి

పేదలకు ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదని, అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 14: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేదని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందిరమ్మ టవర్స్ పనులకు 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఫ్లాట్లు కేటాయిస్తామని, లబ్ధిదారులకు ఫ్లాట్‌తో పాటు భూమిలో వాటాకు సంబంధించిన హక్కులు కూడా కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే లక్ష్యమని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ

పండగ వేళ రాజకీయ నిరసనలతో వ్యాపారాలకు దెబ్బ..
రాహుల్‌కు వర్తక సంఘాల అల్టిమేటం!

- ఆందోళనలపై పునరాలోచించాలని రాహుల్ గాంధీకి విజ్ఞప్తి
- మార్కెట్ల రక్షణకు ప్రధాని మోదీ జోక్యం కోరిన వర్తక సంఘాలు
- చట్టబద్ధ వ్యాపారాలకు ఆటంకం కలగకుండా చూడాలని సీజేఐకి లేఖలు
- సాధారణ వ్యాపారంలో 10-20 శాతమే జరుగుతోందని సంఘాల వెల్లడి
- చిన్న వ్యాపారులు, కార్మికుల జీవనోపాధిపై ప్రభావం పడుతోందని ఆందోళన



పండగల సీజన్‌లో రాజకీయ నిరసనల ప్రభావం వ్యాపారాలపై పడుతోందని దేశవ్యాప్తంగా పలు వర్తక, పారిశ్రామిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. 'ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లకు వెళ్లే దారుల్లో ఆంక్షలు, రహదారుల దిగ్బంధం వల్ల వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నాయి. నిరసనల విషయంలో పునరాలోచించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశాయి. వ్యాపార సంస్థలు, కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రధాని మోదీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకోవాలని కోరాయి.

పండగ సీజన్‌పైనే ప్రభావం!

ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన సంఘాలు అక్టోబర్ 12, 13 తేదీల్లో ఈ మేరకు లేఖలు రాశాయి. నవరాత్రులు, దసరా, దీపావళి, ఛత్ పూజ సమయంలో వ్యాపారాలు ఊపందుకుంటాయని గుర్తుచేశాయి. ఈ తరుణంలో నిరసనల వల్ల వినియోగదారుల రాక తగ్గితే చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, రోజువారీ కూలీల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశాయి.

రాజకీయాలకు వ్యాపారులు బలికావాలా?

'భారతీయ ఉద్యోగ్ వ్యాపార్ మండల్' ఢిల్లీ విభాగం, ఉత్తర్‌ప్రదేశ్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్, 'ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా' తదితర సంఘాలు రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశాయి. రాజకీయ విభేదాలకు వ్యాపారులు ఆర్థిక మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశాయి. పండగల సమయంలో వీధి నిరసనలను విరమించి, చర్చలు, చట్టపరమైన మార్గాల ద్వారా తమ అభ్యంతరాలను వ్యక్తం చేయాలని సూచించాయి.

ప్రధాని, సీజేఐకి వర్తక సంఘాల లేఖలు

ప్రధాని మోదీతో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి 'జైపుర్ వ్యాపార్ మహాసంఘ్' లేఖలు రాసింది. మార్కెట్లలో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఢిల్లీలోని 'న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్', 'నై సడక్ ట్రేడర్స్ అసోసియేషన్', 'మయాపురి పారిశ్రామిక సంఘం' సహా పలు సంస్థలు కూడా మార్కెట్లకు రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని విజ్ఞప్తి చేశాయి.

ప్రేమ, పెళ్లిళ్ల విషయంలో యువతకు ఒవైసీ కీలక సూచనలు

అమ్మాయి నచ్చితే పెళ్లి చేసుకున్నాకే 'ఐ లవ్ యూ' చెప్పాలని సలహా

పెళ్లి తర్వాతే జీవితంలో స్థిరపడతారని, ముందు కాదని వ్యాఖ్య

పెళ్లికాని వాళ్లతోనే సమస్యలంటూ విమర్శలు



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక
15 గురువారం - అక్టోబర్ 2026

పండగ వేళ రాజకీయ నిరసనలతో వ్యాపారాలకు దెబ్బ.. రాహుల్‌కు వర్తక సంఘాల అల్టిమేటం!

'ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్స్' (ఎఫ్ఏఐడీఏ), 'బెంగళూరు హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్' సైతం న్యాయపరమైన రక్షణ కోరాయి. మహిళా వ్యాపారులు, చిన్న పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ సంస్థల ఇబ్బందులనూ పలు సంఘాలు ప్రస్తావించాయి. కేరళంలోని 'కాలికట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ' కూడా మార్కెట్లు, రవాణా మార్గాలకు రక్షణ కల్పించాలని కోరింది. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన హక్కును గౌరవిస్తూనే, చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశాయి.

ఖాన్ మార్కెట్‌లో 10-20 శాతానికే వ్యాపారం!

ఢిల్లీలోని 'ఖాన్ మార్కెట్ ట్రేడర్స్ అసోసియేషన్' అధ్యక్షుడు సంజీవ్ మెహ్రా తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసుల బారికేడ్ల వల్ల వినియోగదారులు మార్కెట్‌కు చేరుకోవడం కష్టంగా మారింది. దీంతో సాధారణ స్థాయిలో 10-20 శాతం వ్యాపారమే జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అయితే నిరసనల వల్ల జరిగిన మొత్తం ఆర్థిక నష్టంపై స్వతంత్రంగా ధ్రువీకరించిన గణాంకాలు ఈ లేఖల్లో లేవు.

వచ్చే బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, అక్టోబర్ 14: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేదని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందిరమ్మ టవర్స్ పనులకు 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఫ్లాట్లు కేటాయిస్తామని, లబ్ధిదారులకు ఫ్లాట్‌తో పాటు భూమిలో వాటాకు సంబంధించిన హక్కులు కూడా కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే లక్ష్యమని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇళ్లను కేటాయిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

ప్రేమ, పెళ్లిళ్ల విషయంలో యువతకు ఒవైసీ కీలక సూచనలు

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రేమ, పెళ్లి విషయంలో యువతకు ఆసక్తికరమైన సూచనలు చేశారు. ప్రేమ భావనలు వ్యక్తం చేసే కంటే ముందు పెళ్లికి ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. యువతకు ఎవరైనా అమ్మాయి నచ్చితే, ముందుగా పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలని, ఆ తర్వాతే ఆమెకు 'ఐ లవ్ యూ' చెప్పాలని సూచించారు. ఓ సభలో యువతను ఉద్దేశించి ఒవైసీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జీవితంలో పూర్తిగా స్థిరపడ్డాకే పెళ్లి చేసుకుంటామని చెప్పే యువత తీరును ఆయన తప్పుబట్టారు. "సెటిల్ అయ్యాక పెళ్లి చేసుకోవడం కాదు, పెళ్లి చేసుకుంటేనే జీవితంలో సెటిల్ అవుతారు" అని ఆయన స్పష్టం చేశారు. తన నెరిసిన గడ్డాన్ని చూపిస్తూ, "నా గడ్డం తెల్లబడింది, నేను ఇప్పటికీ పూర్తిగా సెటిల్ అవ్వలేదు. పెళ్లి చేసుకుంటే జీవితంలోని మిగతా అంశాలన్నీ అవే సర్దుకుంటాయి" అని సరదాగా వ్యాఖ్యానించడంతో సభలో నవ్వులు పూశాయి.పెళ్లి చేసుకోని వారు చుట్టుపక్కల వారికి సమస్యలు సృష్టిస్తారని, ఇంట్లో ఎవరూ లేనివారే అందరినీ ఇబ్బంది పెడతారని ఆయన వ్యాఖ్యానించారు. పెళ్లి చేసుకోవడం ద్వారా జీవితంలో స్థిరపడటం చాలా ముఖ్యమని ఆయన నొక్కిచెప్పారు.

రైల్వే ఉద్యోగులకు కేంద్రం పండగ కానుక.. 78 రోజుల వేతనం బోనస్!

కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయానికి ఆమోదం సుమారు 11.40 లక్షల మంది నాన్-గెజిటెడ్ సిబ్బందికి లబ్ధి ఉద్యోగికి గరిష్ఠంగా రూ.17,951 చొప్పున చెల్లింపు పనితీరును ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయమన్న రైల్వే శాఖ దసరా, దీపావళి పండగల సీజన్‌కు ముందు భారతీయ రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైల్వే శాఖలోని నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు 78 రోజుల వేతనానికి సమానమైన ఉత్పాదకత ఆధారిత బోనస్ ఇచ్చే ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా దాదాపు 11.40 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు.ఈ బోనస్ రైల్వే శాఖలోని గ్రూప్-సి ఉద్యోగులకు వర్తిస్తుంది. వీరిలో ట్రాక్ మెయింటెనర్లు, లోకో పైలట్లు, ట్రైన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్ వంటి కీలక సిబ్బంది ఉన్నారు. రైల్వేలలో వీరి పాత్రను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ ప్రోత్సాహకాన్ని ప్రకటించింది.బోనస్‌ను 78 రోజుల వేతనంగా లెక్కించినప్పటికీ, చెల్లింపుల పరిమితుల ప్రకారం ప్రతి ఉద్యోగికి గరిష్ఠంగా రూ.17,951 మాత్రమే అందుతుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైల్వేల పనితీరును పరిగణనలోకి తీసుకుని ఈ బోనస్‌ను ఖరారు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరంలో భారతీయ రైల్వేస్ రికార్డు స్థాయిలో 1,670 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడంతో పాటు, సుమారు 741 కోట్ల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చింది.

ఉద్యోగుల అంకితభావం, కృషిని గుర్తించి వారిలో స్ఫూర్తిని నింపేందుకే ఈ బోనస్‌ను అందిస్తున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మెరుగైన పనితీరు కనబరిచేలా సిబ్బందిని ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. బోనస్ చెల్లింపుల కోసం అవసరమైన నిధులను ఇప్పటికే కేటాయించినట్లు అధికారులు స్పష్టం చేశారు. పండగల వేళ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రైల్వే ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం మరో అవకాశం

తెలంగాణలో బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించింది.హైదరాబాద్, అక్టోబర్ 14: రాష్ట్రంలో బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించింది. అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 31 వరకు దరాఖస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2026 ఫాల్ సెషన్‌లో విదేశాల్లో చదవాలనుకునే అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.ఈ పథకం ద్వారా విదేశాల్లో మాస్టర్స్, డాక్టోరల్ కోర్సుల కోసం విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. ఇందుకోసం దరఖాస్తుదారుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉండాలి. దరఖాస్తుదారుల వయస్సు 35 ఏళ్లకు మించకూడదు. గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి. విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు +=జులో 260 లేదా +హీూలో 550 స్కోర్ సాధించి ఉండాలి. అలాగే ూజుఖీూ 60 లేదా ×జుూూ 6.0 లేదా్రూజు 50 స్కోర్ కలిగి ఉండాలి. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులకు అక్టోబర్ 31, 2026 చివరి తేదీగా నిర్ణయించారు.

యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం: మంత్రి తుమ్మల

హైదరాబాద్, అక్టోబర్14: రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు.

ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు.

ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, యాంత్రీకరణ, గోదాముల నిర్మాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.

కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఉగ్రరూపం.. అధికారులకు తీవ్ర హెచ్చరిక

పదేపదే చెప్పినా పరిస్థితి మారలేదని అధికారులపై అసహనం
నిర్లక్ష్యం చేస్తే స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జెన్కో సీఎండీని సస్పెండ్ చేస్తానని హెచ్చరిక
రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై యూకే మేయర్ల బృందంతో సీఎం చర్చలు
ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ఆహ్వానం

తెలంగాణలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పనితీరుపై ఆయన నిప్పులు చెరిగారు. ఎన్నిసార్లు ఆదేశాలు ఇచ్చినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సీఎం, అధికారులు తమ తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని, ఉన్నతస్థాయి అధికారులను సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడబోనని గట్టి హెచ్చరిక జారీ చేశారు.

బుధవారం విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. భవిష్యత్తులో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ, ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు పూర్తిస్థాయిలో లింకేజీలు ఉన్నప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో ఎందుకు జరగడం లేదని నిలదీశారు. "పదేపదే చెప్పినా మీలో చలనం రావడం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? ఇదే నిర్లక్ష్యం కొనసాగితే ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ చీఫ్ సెక్రటరీ), జెన్‌కో సీఎండీ సహా ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. విద్యుత్ కోతలకు గల కారణాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని, సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

యూకే మేయర్లతో సీఎం భేటీఅంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మేయర్ల ప్రతినిధి బృందం కలిసింది. ఈ సమావేశంలో తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా హెల్త్‌కేర్, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, పరిశోధన, తయారీ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం వారికి వివరించారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వ్యాపార అనుకూల వాతావరణం ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా "యూకే-ఇండియా సీఈటీఏ అండ్ రీజనల్ సినర్జీస్" అనే అంశంపై యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన నివేదికను సీఎం ఆవిష్కరించారు. అనంతరం, డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026"కు హాజరు కావాల్సిందిగా యూకే ప్రతినిధులను ఆయన సాదరంగా ఆహ్వానించారు.



షార్జాలో భారతీయుడికి జాక్‌పాట్.. లాటరీలో రూ. 13 కోట్లు!

షార్జాలో నివసిస్తున్న భారతీయుడికి బంపర్ లాటరీ
యూఏఈ లాటరీలో రూ. 13 కోట్ల రెండో బహుమతి గెలుపు
ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్‌తో మారిన కిషోర్ అదృష్టం
మొదట వార్త చూసి నమ్మలేకపోయానన్న విజేత
ఈ డ్రాలో మొదటి బహుమతి ఎవరికీ దక్కలేదు

యూఏఈలోని షార్జాలో నివసిస్తున్న కిషోర్ అనే ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. ఆయన ఏకంగా 5 మిలియన్ దిర్హమ్‌ల (సుమారు రూ. 13 కోట్లు) లాటరీ గెలుచుకున్నారు. యూఏఈ లాటరీలో రెండో బహుమతిని ఆయన సొంతం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. అక్టోబర్ 3న యూఏఈ లాటరీ నిర్వాహకులు డ్రా తీశారు. ఈ డ్రాలో కిషోర్ కొనుగోలు చేసిన టికెట్‌కు రెండో బహుమతి దక్కింది. ఆయన అధికారిక వెబ్‌సైట్ ద్వారా 50 దిర్హమ్‌లు (సుమారు రూ. 1300) వెచ్చించి ఈ టికెట్‌ను కొనుగోలు చేశారు. లాటరీ ఫలితాలు వెలువడిన తర్వాత, విజేతల జాబితాలో తన పేరు చూసి మొదట నమ్మలేకపోయానని కిషోర్ తెలిపారు. ఆ తర్వాత తన వద్ద ఉన్న టికెట్ నంబర్‌తో సరిచూసుకుని, విజేతను తానేనని నిర్ధారించుకున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ లాటరీ డ్రాలో 30 మిలియన్ దిర్హమ్‌ల (సుమారు రూ. 78 కోట్లు) భారీ జాక్‌పాట్‌ను ఎవరూ గెలుచుకోలేదని నిర్వాహకులు తెలిపారు. కిషోర్ లాటరీ గెలిచిన విషయాన్ని యూఏఈ లాటరీ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఒక్క లాటరీ టికెట్‌తో రాత్రికి రాత్రే కోటీశ్వరుడైన కిషోర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా అభివృద్ధిలో వివక్ష లేదు

- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదు.. అర్హతే ప్రామాణికం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.....

హైదరాబాద్:-(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14

: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ కుటుంబం ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాలకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిమితమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానంగా చూస్తోందని అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి రాష్ట్ర పరిశ్రమలు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిమాట్లాడతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు.క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా





ఎంపిక చేసినట్లు తెలిపారు.ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం.పూర్తయిందని రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు.

ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారి చేతుల మీదుగా తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు.

గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి, సమీప ప్రాంతాల్లోని అర్హులైన పేదలకు నిబంధనల ప్రకారం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఉన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం సుమారు 440 కోట్ల రూపాయిలు ఖర్చు చేశామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ ఎండీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూచౌదరి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో లబ్ధిదారులు స్నేహ, శివకుమారి, రెహ్మతి తదితరులు మాట్లాడి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని, ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. అనంతరం ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపు జరిగింది.

ఢిల్లీలో FCRA సంయుక్త పార్లమెంటరీ కమిటీ, వాణిజ్య కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ అర్వింద్....

న్యూఢిల్లీ,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14,

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి న్యూఢిల్లీలో అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఖీజ=ూ) సవరణ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో, అలాగే అక్టోబర్ 14న జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

ఖీజ=ూ సవరణ బిల్లుపై విస్తృత చర్చలుఖీజ=ూ సవరణ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో విదేశీ విరాళాల నియంత్రణ, వాటి వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం, చట్టపరమైన నిబంధనల అమలు వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది.

అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన సమావేశాల్లో వివిధ మత, సామాజిక, సేవా సంస్థల ప్రతినిధులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయ నిపుణులు, విద్యాసంస్థల ప్రతినిధుల నుంచి బిల్లుపై అభిప్రాయాలు, సూచనలను కమిటీ స్వీకరించింది.విదేశాల నుంచి అందే నిధులు చట్టబద్ధమైన మార్గాల్లో వినియోగించబడేలా చూడటం, నిధుల వినియోగంలో పారదర్శకతను





పెంపొందించడం, సంబంధిత సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి అంశాలు ఈ సమావేశాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

వాణిజ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీలిఅక్టోబర్ 14న న్యూఢిల్లీలో జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలోనూ ఎంపీ అర్వింద్ ధర్మపురి పాల్గొన్నారు. దేశ వాణిజ్య రంగ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఎగుమతుల ప్రోత్సాహం, దేశీయ పరిశ్రమలకు అవకాశాల కల్పన, వాణిజ్య రంగంలో ఎదురవుతున్న సవాళ్లు వంటి అంశాలపై పార్లమెంటరీ కమిటీల ద్వారా జరిగే పరిశీలనలు, చర్చలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైనవి.పార్లమెంటరీ కమిటీల సభ్యుడిగా వివిధ రంగాలకు సంబంధించిన విధానపరమైన అంశాల పరిశీలనలో భాగస్వామ్యం కావడం ద్వారా ఎంపీ అర్వింద్ ధర్మపురి దేశ అభివృద్ధికి సంబంధించిన చర్చల్లో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విధానాల రూపకల్పనలో పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన అమలు అత్యంత కీలకమని ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో పాల్గొని, దేశ అభివృద్ధికి దోహదపడే విధానపరమైన చర్చల్లో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

సుదర్శన్ గౌడ్ కుటుంబానికి 6 లక్షల రూపాయల చెక్కును అందజేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటాం.

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14

: రష్యా--ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ కుటుంబం చేసిన విజ్ఞప్తిపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో, సీఎం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ.6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారుఅట్టి ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.ఉపాధి కోసం సుమారు నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన సుదర్శన్ గౌడ్.. అక్కడ కొనసాగుతున్న యుద్ధంలో క్షిపణులు, డ్రోన్ దాడుల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లి అనారోగ్యానికి గురై కాళ్ళు చేతులు పోగొట్టున్న అబ్బాడి శ్రీనివాస్ ని పరామర్శించి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య జిల్లా మండల నాయకులు ఎన్నారై. సెల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో ప్రత్యేక సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ సమావేశం.....

మెట్ పల్లి: (మణి సాక్షి) అక్టోబర్ 14:

ఇద్దరూ పరస్పరం రాజీ కుదుర్చుకోవడం ద్వారా పెండింగ్ కేసులకి మోక్షం లభిస్తోందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 21 న చెక్ బౌన్స్ కేసులకి సంబంధించి దేశవ్యాప్తంగా ప్రత్యేక అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చెక్ బౌన్స్ కేసుల్లో ఇద్దరూ పరస్పరం రాజీ పడటం వల్ల సమయం తో పాటూ, ఖర్చులు కూడా ఆదా అవుతాయని తెలిపారు. కక్షి దారుల రాజీ కోసం ఇరుపార్టీల న్యాయవాదులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, లోక్ అదాలత్ మెంబెర్స్ వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి, పుప్పాల లింబాద్రి, ఎలముల రాంబాబు, గుమ్మడి రాజేశ్వర్, మగ్గిడి నర్సయ్య, కోల అశోక్, కాజీపేట స్రవంతి, మామిడిపల్లి విజయలక్ష్మి, వెల్మల స్వప్న, రజిత ఉన్నారు.



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఎన్. ప్రసూనాంబ బాధ్యతల స్వీకరణ....

జగిత్యాల. (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఎన్. ప్రసూనాంబ బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీ పై జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమితులై నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే.వై. ప్రసాద్ కలెక్టరేట్ ఏవో కిషన్ కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



కిసాన్ మేళా

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:



జగిత్యాల జిల్లా రూరల్ మండలం పొలాస గ్రామంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కళాశాలలో వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.రైతులు తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పంటల సాగుపై దృష్టి సారించాలని, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని కోరారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకునేలాప్రోత్సహించడం కిసాన్ మేళాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు అనంతరం పలువురు రైతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

డీసీసీ మైనారిటీ చైర్మన్ నయీమ్ కు ఘనంగా సన్మానం..

జగిత్యాల/కోరుట్ల, (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.ఏ. నయీమ్ ను ఏఆర్ వెజిటబుల్స్ యాజమాన్యం మొహమ్మద్ అర్షద్ మొహమ్మద్ అష్ణు లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నయీమ్ భాయ్‌కు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. మైనారిటీల అభ్యున్నతికి, యువత సంక్షేమానికి, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి నయీమ్ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి, ప్రజాసేవలో ముందుండే ఆయనకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి సన్మాన కార్యక్రమంలో పలువురు మైనారిటీ యువకులు పాల్గొన్నారు.



నూతన అదనపు కలెక్టర్ ప్రసూనాంబకు అభినందనలు

సన్మానించిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

జగిత్యాల జిల్లాకు నూతనంగా నియమితులైన అదనపు కలెక్టర్ ఎన్.ప్రసూనాంబ ను జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ, కార్యదర్శి ఉమ్మడి నారాయణ తదితర నేతలు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి అభినందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కు శాలువా కప్పి, పూల బొకే అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. జిల్లాలో నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ ప్రసూనాంబ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం నేతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శంకరమ్మ, సుమన్, రవి తదితరులు పాల్గొన్నారు



కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఎన్. ప్రసూనాంబ బుధవారం బాధ్యతలు స్వీకరించగా మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బాధ్యతలను సమర్థవంతంగా ప్రజలతో మమేకమై నిర్వర్తించాలని జిల్లా కు రాష్ట్ర స్థాయి లో గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. అనంతరం జిల్లా పరిపాలన అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.



ఓటరు జాబితాల ప్రత్యేక నమోదు కార్యక్రమం

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి. కలెక్టర్ సత్యప్రసాద్....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, జాబితాలోని వివరాల్లో తప్పులు ఉన్నవారు సవరణలు చేయించుకోవాలని సూచించారు.
18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, అర్హులైన వారెవరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు, పేరు తొలగింపు, చిరునామా మార్పు, ఇతర వివరాల



సవరణలకు సంబంధించి అవసరమైన దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. ప్రజలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సంప్రదించి ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని అధికారులు సూచించారు.
జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ స్థాయి అధికారులు రెండు రోజులూ తప్పనిసరిగా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించుకోవాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత, ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్లు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు.

కూష్మాండ అవతారంలో దర్శనమిచ్చిన కనక దుర్గ అమ్మవారు....

జగిత్యాల(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

పట్టణ కేంద్రంలోని కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు కూష్మాండ అవతార శాకాంబరీ అలంకారణలో దర్శనం ఇచ్చారు.. సప్త హారతులతో విశేష కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నిత్య పూజ, నక్షత్ర హారతి అనంతరం అభిషేకం భవానీ మాతలు, దీక్ష పరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు, అనంతరం సప్త హారతులతో కనక దుర్గా అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అమ్మవారి మండపానికి చేరుకున్న భక్తులు బిక్షగా అన్నప్రసాదం స్వీకరించినట్లు కనక దుర్గ సేవ సమితి సభ్యులు తెలిపారు.



దర్గా కాజీపేట బంధం చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన : ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉత్సవ కమిటీ పర్యవేక్షణ... జనం మెచ్చేలా వసతులు....

కాజిపేట్ :(మణి సాక్షి) ప్రతినిధిఅక్టోబర్ 14

ఆడపడుచుల ప్రకృతి పండుగ సద్దుల బతుకమ్మ వేడుకల కోసం కాజీపేట దర్గా బంధం చెరువు సుందరంగా ముస్తాబౌతుంది. ఉత్సవాలకు వచ్చే మహిళలకు ఎలాంటి లోటుబాట్లు లేకుండా ఉత్సవ కమిటీ ముఖ్య నాయకులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను వేగవంతం చేస్తున్నారు





కూరగాయలు కొంటుండగా కుప్పకూలిన వ్యక్తి.. గుండెపోటుతో మృతి

సూర్యాపేట జిల్లాలో విషాద ఘటన కూరగాయలు కొంటుండగా కుప్పకూలిన వ్యక్తి గుండెపోటుతో మృతి చెందినట్టు ప్రాథమిక నిర్ధారణసీపీఆర్ చేసి కాపాడేందుకు విఫలయత్నం చేసిన స్థానికులు సీసీ కెమెరాల్లో రికార్డైన సంఘటనసూర్యాపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కూరగాయలు కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళ్లిన ఓ వ్యక్తి, అక్కడికక్కడే కుప్పకూలి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, బేతవోలు గ్రామంలో జరిగింది.బేతవోలు గ్రామానికి చెందిన బెజవాడ శ్రీనివాస్ అనే వ్యక్తి కూరగాయల కోసం స్థానిక మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ ఓ బండి వద్ద కూరగాయలు కొనుగోలు చేస్తుండగా, ఉన్నట్టుండి అస్వస్థతకు గురై బండి కింద పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, శ్రీనివాస్‌ను బయటకు తీసి ప్రథమ చికిత్స (సీపీఆర్) చేశారు. ప్రాణం కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం హుటాహుటిన సమీపంలోని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, శ్రీనివాస్‌ను పరీక్షించిన వైద్యులు, అతను అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. శ్రీనివాస్ గుండెపోటు కారణంగా మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాదకర సంఘటన మొత్తం అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయి

